క్లుప్తంగా

ముస్లింలకు కూటమి ద్రోహం

● వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ సంయుక్త కార్యదర్శి జానీబాషా


షేక్ జానీబాషా

సింగరాయకొండ(మర్రిపూడి): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ముస్లింలకు ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ సంయుక్త కార్యదర్శి షేక్ జానీబాషా తీవ్ర విమర్శ చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి కలిసి ముస్లింలకు చేసిన అన్యాయానికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. టీడీపీ పోటీ చేస్తున్న 144 అసెంబ్లీ స్థానాల్లో అతి తక్కువగా ముస్లింలకు మూడు స్థానాలు కేటాయించగా జనసేన, బీజేపీ ఒక్కరికీ అవకాశమివ్వలేదన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమిని మట్టి కరిపించేందుకు ముస్లింలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల అధికారులకు శిక్షణ

కొండపి(మర్రిపూడి): మండల కేంద్రమైన కొండపి ప్రభుత్వ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాల అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎ.కుమార్, ఎన్నికల పరిశీలనాధికారి స్పెషల్ కలెక్టర్ ఝాన్సీలక్ష్మి హాజరై పీఓలు, ఏపీఓలకుకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ కార్యక్రమం ఈ నెల 7, 13, 14వ తేదీల్లోనూ నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, పీవోలు, ఏపీఓలు పాల్గొన్నారు.

వేలానికి అనుగుణంగా బేళ్లు ఉండాలి


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: రైతులు వేలానికి అనుగుణంగా పొగాకు బేళ్లు తీసుకొచ్చి సరైన ధర పొందాలని, అలాగే పొగాకు బేళ్లు 150 కేజీల మించరాదని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ.234 పలికింది. చిరుకూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాల రైతులు 972 బేళ్లు వేలానికి ఉంచగా 823 బేళ్లను వ్యాపారులు పోటాపోటీగా కొనుగోలు చేశారు. కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.229.15 పలికింది.

రేషన్ దుకాణాలపై 6 ఏ కేసు నమోదు

సీఎస్‌పురం (పామూరు): మండల కేంద్రమైన సీఎస్ పురంలోని రేషన్ దుకాణాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం చీరాల కృష్ణ మోహన్, రామ్‌నారాయణ రెడ్డి, డేవిడ్‌రాజు, ఆర్‌వీఎస్ కృష్ణమోహన్, స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ పి.మధుసూదర్‌రావు తనిఖీ చేశారు. రెండో రేషన్ దుకాణంలో రికార్డుల్లోని నిల్వలకంటే స్టాక్ తక్కువగా ఉన్నట్లు, మూడో రేషన్ దుకాణంలో రికార్డులకంటే దుకాణంలోని స్టాక్ అధికంగా ఉన్నట్లు గుర్తించి దుకాణంపై 6ఏ కేసు నమోదు చేసి స్టాక్‌ను స్థానిక వీఆర్‌ఓకు స్వాధీనం చేశారు.

రంజాన్ సంతోషంగా జరుపుకోవాలి


రంజాన్ తోఫా సరుకులు పంపిణీ చేస్తున్న వెంకటసాయి

కందుకూరు: పవిత్రమైన రంజాన్ పండుగను ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకటసాయి అన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో పట్టణంలోని 6వ వార్డులోని కోట కట్టవీధిలో పేదలకు రంజాన్‌తోఫా సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో దానానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, పేదలకు దానం చేయాలనే నియమం కూడా ఉందని చెప్పారు. పండగ అంటే ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకునేది అని, పేదరికం కారణంగా ఏ ఒక్కరూ పండగకు దూరం కాకూడదన్నారు. ఎంతో పెద్ద మనసుతో రఫీ అందిస్తున్న సరుకులు పేదలకు ఆసరాగా ఉంటాయని చెప్పారు. పట్టణంలోని ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు ఎంతో మేలు చేసిందని, సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేశారని చెప్పారు. అలాగే ముస్లింలకు రిజర్వేషన్ కల్పించి ఆదుకున్న ఘనత కూడా రాజశేఖర్‌రెడ్డిదని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డీసీహెచ్ మాలకొండయ్య, రేణమాల అయ్యన్న పాల్గొన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధికి కట్టుబడి ఉంటా

● మండలంలో సమస్యలు పరిష్కరిస్తా
● వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవి రెడ్డి భాస్కరరెడ్డి

హనుమంతునిపాడు: జిల్లాలో ప్రతి మండలం అభివృ ద్ధి చేసేందుకు కట్టు బడి ఉంటానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం హనుమంతునిపాడులో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. తనకు 36 సంవత్సరాలుగా వైఎస్సార్ కుటుంబంతో అనుబంధం ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసినట్లే.. ఒంగోలు పార్లమెంటును కూడా చేయాలని.. దీనికి ఎంపీగా పోటీ చేయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పంపారన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృ ద్ధిపై 240 పేజీల బుక్ ప్రింట్ చేసి ఇంటింటికీ పంపిణీ చేశానన్నారు. ఒంగోలులోని 7 నియోజకవర్గాలు అభివృ ద్ధి చేయటమే నా ప్రధాన లక్ష్యం అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రజలను లక్షాధికారులను చేస్తానంటున్నాడని, ఇప్పటికే జగనన్న 130 సార్లు బటన్ నొక్కి రూ. 2.70 లక్షల కోట్లు ప్రజలకిచ్చారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ


ప్రత్యేక దువాలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దద్దాల నారయణ యాదవ్, పార్టీ నేతలు


హెచ్‌ఎంపాడులో జరిగిన సమ్మేళన సమావేశంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర రెడ్డి

యాదవ్‌కు, ఎంపీ అభ్యర్థిగా తనకు బటన్లు నొక్కి ఓటు వేయాలన్నారు. మరోసారి జగనన్నను ముఖ్య మంత్రిని చేయాలన్నారు. కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సాధారణ జెడ్పీటీసీ అయిన నాకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు కేటాయించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. బడుగు బలహీన వర్గాలకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మహన్‌రెడ్డిదన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ మండలంలో గత ఎన్నికల కంటే ఎక్కు మెజార్టీ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీకి వస్తాయన్నారు. టీడీపీ మండలంలో ఫ్యాన్ గాలికి బంగాళా ఖాతంలో కలవడం ఖాయమన్నారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రెండు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీడీపీ నాయకులు మాయ మాటలు నమ్మవద్దు

టీడీపీ నాయకులు మాయ మాటలు నమ్మి ప్రజలు మోస మోవద్దని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనాయాణ రెడ్డి అన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపు మాటలకు ఓటర్లు నమ్మవద్దన్నారు. జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాదు రెడ్డి (బన్ని) మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత ఎస్సీ, ఎస్సీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలను ఉన్నత స్థాయి పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. సంతనూతల పాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, పలు విభాగాల నేతలు గాయం బలరామి రెడ్డి,


హెచ్‌ఎంపాడులో చెవిరెడ్డిని, దద్దాలను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

గాయం ఈశ్వరమ్మ, వేశపోగు గురుప్రసాదు, భవనం క్రిష్టారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, రుద్రపాటి శోభ, కొదమల బెంజి, గ హసారదులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, జి.వెంకటేశ్వరెడ్డి, షేక్ మౌలాలి, చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి, జి. ఆదినారాయణ రెడ్డి, నారాయణస్వామి, టి.తిరుపతరెడ్డి, కత్తి రాజారావు, గాయం రామక్రిష్టారెడ్డి, గాలం రామక్రిష్ణ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక అలీ మసీద్ సమీపంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం శుక్రవారం రాత్రి జరిగింది. వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక దువాలో భాగస్వాములయ్యారు. ఎమ్మెల్యే, పార్లమెంట్ డిప్యూటీ కోఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్‌బాబు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫార్, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఖాశింసా, మాజీ అధ్యక్షుడు లతీఫ్, మాజీ ఎంపీటీసీ జిలాని, వైస్ చైర్మన్లు పులిశాంతి


పుష్ప గుచ్ఛం అందిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి

గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు ఎస్‌కే ఫయాజ్, ఎస్‌కే ఖాజా, దేవకి రాజీవ్ సయ్యద్ రిజ్వానా ఖాలక్, మీరావలి, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, గ్యాస్ సందాని, నాగూర్‌వలి, ఏఎంసీ డైరక్టర్లు రహిమాన్, బొట్టు శ్రీను, ఖాశింసా, ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ రసూల్, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చాంద్ బాషా, జిలాని, పఠాన్ ఖాదర్ ఖాన్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జగ్జీవన్ రాం ఆశయాలు కొనసాగించాలి

● ఘనంగా జయంతి వేడుకలు

కనిగిరి రూరల్: దళిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆయన 116వ జయంతి సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో గల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ భారత దేశ తొలి ఉప ప్రధానికి జగ్జీవన్ రాం అనేక సేవలు అందించారని కొనియడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి జగ్జీవన్ రావు చేసిన కృషిని కీర్తించారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్. మాణిక్యరావు, జి. అబ్రహం లింకన్, శ్రీరాం సతీష్, పలు విభాగాల నేతలు కటికల వెంకట రత్నం, చింతంగుంట్ల కిషోర్, గోనా సదా, పలుకూరి భాస్కర్, జి. రవికుమార్, చిట్టిబాబు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీను, మాలీ యాదవ్, దేవకి రాజీవ్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, నాలీ వెంకటేశ్వర్లు, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, తూము కష్టారెడ్డి, బాలకష్టారెడ్డి, మీరావలి, డాక్టర్ రసూల్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, చాంద్ బాషా, నారాయణ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం బీటీఏ, బహుజన, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ, పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం విగ్రహానికి నివాళులర్పించారు.


కనిగిరి: జగ్జీవన్ రాంకు నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్, చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం

పామూరు: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం అని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం 116వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలవద్ద విగ్రహానికి నివాళులర్పించారు. యాదాల సాయికిరణ్, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, కేతు రమేష్‌రెడ్డి, జె.గోవిందయ్య, యాటా రాఘవేంద్ర, శ్రీరాం శ్రీను,


పామూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ, ప్రజాసంఘాల నాయకులు

మందిరెడ్డి నారాయణరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, పాలేటి ప్రేం, సూరిపోగు మాల్యాద్రి, నారా రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 50 కుటుంబాలు చేరిక


సింగరాయకొండ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 50 కుటుంబాలవారు శుక్రవారం మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్‌ముజీర్ జనసేన వీర మహిళ షేక్ షకీల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల కేంద్రంలో డ్రైవర్‌పేట, గోపాల్‌నగర్, అంబేడ్కర్ నగర్, మాగుంట సుబ్బరామిరెడ్డి కాలనీకి చెందిన వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీలో చేరికలు బాగా పెరిగాయన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడమే తన కర్తవ్యం అన్నారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల కాలంలోనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించానని, లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయించానన్నారు. 1.15 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నియోజకవర్గ ప్రజలకు అందజేశానని తెలిపారు. గతంలో ఎవరూ చేయని విధంగా గ్రావెల్ రోడ్లు తన సొంత నిధులతో వేయించానని తెలిపారు. నియోజకవర్గానికి రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు చేయించానని చెప్పారు. ఎమ్మెల్యేగా స్వామిని రెండుసార్లు గెలిపిస్తే.. అభివృద్ధిని గాలికి వదిలేశారని, ఇప్పుడేమో నియోజకవర్గంలో మళ్లీ తనను గెలిపించాలని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సింగరాయకొండలో దేవాదాయ భూముల రిజిస్ట్రేషన్ సమస్య, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. సామంతుల రవికుమార్ రెడ్డి, పిచ్చెయ్య యాదవ్, మసనం వెంకట్రావు, పఠాన్ రియాజ్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందాం

పామూరు: అర్హులైన పేదలందరికీ పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా చేసుకుందామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి అన్నారు. మండలంలోని కంబాలదిన్నె, ఎస్సీ కాలనీలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీయంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల రూపంలో రూ. 1 లక్ష మొదలుకుని రూ.8 లక్షల వరకు లబ్ధి పొందారన్నారు. ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌లను గెలిపించుకుందామన్నారు. పలు విభాగాల నేతలు గంగసాని హుసేన్‌రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, యటా రాఘవేంద్ర, జె.గోవిందయ్య, కొల్లా రమణయ్య, పిచ్చాల రమణయ్య, ఎదురూరి రామిరెడ్డి, నక్కా మాల్యాద్రి


పామూరు: మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి

రెడ్డి, పిచ్చాల తిరుపతిరెడ్డి, నీలం వెంకట రమణయ్య, అంబటి మోహన్‌రెడ్డి, శ్రీరాం శ్రీను, నీలం వెంకటేశ్వర్లు, నారా రవికుమార్ రెడ్డి, నీలం శ్రీరాములు, ఎర్లగొర్ల నరసింహ, హజరత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చింతగుంట్ల రోసిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పోలుబోయిన నరసింహారావు, ఆంద్రా మల్లికార్జున, మార్తల వెంకటేశ్వరరెడ్డి, పొట్టూరి బాబు, వెన్నం వెంకటరెడ్డి, ఒంగోలు జాన్సన్, వెంగయ్య, బెజవాడ ఆశీర్వాదం, రొడ్డ మార్కు, దాసరి మాల్యాద్రి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్జీవన్ రాం సేవలు శ్లాఘనీయం


కందుకూరు: జగ్జీవన్ రాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బుర్రా

కందుకూరు: దేశ మొదటి ఉప ప్రధాని, దళిత నాయకుడు బాబూ జగ్జీవన్ రాం 116వ జయంతిని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్.. జగ్జీవన్ రాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతో పాటు దేశ మొదటి తరం రాజకీయ నాయకుల్లో కీలక పాత్ర పోషించిన జగ్జీవన్ రాం వంటి నాయకులు నేటి తరానికి ఆదర్శప్రాయులన్నారు. దేశంలో దళితుల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడ్డారని, దేశ మొదటి ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, రేణమాల అయ్యన్న, డీసీహెచ్ మాలకొండయ్య, గౌడపేరు ఏసు, గణేశం గంగిరెడ్డి, మస్తాన్‌వలి, నసీర్, రాజేంద్రబాబు, గాంధీ, రహీం, రావినూతల రాజు, ఇజ్రాయేల్, లాజర్, ఖాజాహుస్సేన్, సాహిద్, ఎస్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు: బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు శుక్రవారం మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భీమవరం, చాకిచర్ల, కరేడులో ఆయన విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలియచేశారు. మండల ఎంఆర్పీఎస్ నాయకులు ఆలూరి హనోక్, ఆలూరి రమేష్, డొక్కా రాజేష్, దావీదు, హనుమంతు, చిన కోటయ్య పాల్గొన్నారు.

లింగసముద్రం: స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం జయంతి వేడుకలను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కన్వీనర్ పి.తిరపతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. మాజీ సర్పంచ్ మాచేపల్లి మాల్యాద్రి, కేశంరెడ్డి క్రిష్టారెడ్డి, కిలారి సురేంద్ర, వెన్నపూస కొండారెడ్డి, పూరిమిట్ల ముసలయ్య, నారాయణ పాల్గొన్నారు.

డెంగీతో భయం వద్దు

ముండ్లమూరు: గ్రామస్తులు డెంగీతో భయపడాల్సిన పని లేదని జిల్లా మలేరియా అధికారి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాధవీలత భరోసా ఇచ్చారు. మండలంలోని వేముల ఎస్సీ కాలనీలో ఆమె శుక్రవారం పర్యటించారు. కాలనీలో ఇంటింటికీ తిరిగి పరిసరాలను పరిశీలించారు. కాలనీకి చెందిన బాలుడు జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ బాలుడికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు డెంగీ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. బాలుడు పూర్తి కోలుకొని ఇంటికి రావడంతో సమాచారం తెలుసుకున్న మాధవీలత బాలుడి ఇంటికి వచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి జ్వరాలు ఉన్నయా అని పరీక్షలు చేశారు. ఎవరికీ జ్వరాలు లేవని నిర్ధారించారు. గ్రామ ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు.

లక్ష్మీపురంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ

దొనకొండ: మండలంలోని పడమర లక్ష్మీపురంలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠను గ్రామస్తులు మూకుమ్మడిగా జరుపుకున్నారు. వెఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పురోహితులు శివప్రసాదరెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బుర్రా గెలుపుతో కందుకూరు అభివృద్ధి

కందుకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఆదరించాలని ఆయన సతీమణి బుర్రా లక్ష్మి, కుమారుడు లక్ష్మీనారాయణలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని బూడిదపాలెం, పోలీస్‌క్వార్టర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. అటు సంక్షేమంతో పాటు, అభివృద్ధి జరగాలంటే నియోజకవర్గ ఎమ్మెల్యేగా బుర్రాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడికి న్యాయం చేస్తూ నవరత్న సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఈ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి పెద్ద ఎత్తున ఆర్థిక లబ్ధి చేకూరిందని వివరించారు. అలాగే కందుకూరు ప్రాంతంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. కందుకూరు పట్టణంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, డ్రైనేజీలు వంటి నిర్మించారని చెప్పారు. అలాగే భవిష్యత్‌లో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు బుర్రాను గెలిపించాలని కోరారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల మనిషిగా ఉండే బుర్రాకు అండగా నిలవాలని కోరారు. మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, కావున నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, ఎంపీగా విజయసాయి రెడ్డిని గెలిపించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని వివరించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, నాయకులు రహీం, సంధాని, ఖాదర్‌భాష, దేవిశెట్టి రాజేష్, కేశినేని నాగేశ్వరరావు, కూరపాటి వెంకట్రామిరెడ్డి, గొర్రెపాటి శ్రీను, రేణమాల అయ్యన్న, హమీద్, తల్లపనేని గోపి, నగ్గళ్ల నారయ్య, జాజుల కోటేశ్వరరావు, ఆదిలక్ష్మీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.